RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 14 పేజీలు - 05 వెల - 04/- బుధవారం 9 అక్టోబర్ 2024



# చెరొకటి

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్...

## జమ్మూ కశ్మీర్ లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం

ముగిసిన రెండు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు

హర్యానాలో వరుసగా మూడోసారి బీజేపీ

జమ్మూ కశ్మీర్ లో బీజేపీకి ఆశాభంగం

జమ్మూ కశ్మీర్ (90సీట్లు) మేజిక్ ఫిగర్ (46)

| పార్టీ పేరు | సీట్లు |
|---|---|
| జెకెఎన్‌సి | 42 |
| బిజెపి | 29 |
| కాంగ్రెస్ | 06 |
| పిడిపి | 03 |
| సిపిఎం | 01 |
| ఆప్ | 01 |
| జెపిసి | 01 |
| ఇతరులు | 07 |



హర్యానా(90) మేజిక్ ఫిగర్ (46)

| పార్టీ పేరు | సీట్లు |
|---|---|
| బిజెపి | 48 |
| కాంగ్రెస్ | 37 |
| ఐఎన్ఎల్‌డి | 02 |
| ఆప్ | 0 |
| ఇతరులు | 03 |



ఢిల్లీ ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:
హర్యానా, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయింది. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించగా... జమ్మూ కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి గెలుపొందింది. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ కు అనుకూలంగా రాగా... నేడు ఓట్ల లెక్కింపు ట్రెండ్స్ పూర్తి విరుద్ధంగా వచ్చాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ బీజేపీ వరుసగా మూడోసారి హర్యానా పీఠం చేజిక్కించుకుంది. మొత్తం 90 స్థానాలకు గాను కమలం 48 స్థానాల్లో వికసించింది. **మిగతాది 2లో...**

# విజన్ డాక్యుమెంట్ పై ప్రధానితో చర్చించా

## ఢిల్లీ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు

ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

రెండ్రోజుల పాటు సాగిన పర్యటన

ప్రధాని మోదీతో పాటు పలువురు

కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ



ఢిల్లీఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:
సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. అనంతరం, ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వివరించానని చంద్రబాబు వెల్లడించారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి, రాష్ట్రం ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటుందో వివరించానని, అదే సమయంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఇవే అంశాలను ఆయనకు గతంలోనే చెప్పానని, తాజాగా మరోసారి వివరించానని తెలిపారు.
కేంద్రం పథకాలను ఉపయోగించుకోకపోవడం, కేంద్రం పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ లు విడుదల చేయకపోవడం, కేంద్రం ఇచ్చిన నిధులను వేరే ప్రయోజనాల కోసం మళ్లించడం వంటి గత ప్రభుత్వ చర్యలను ప్రధానికి తెలియజేశానని చంద్రబాబు పేర్కొన్నారు.
పోలవరం ప్రాజెక్టుకు తొలి దశ కింద రూ.12,500 కోట్లను క్లియర్ చేసినందుకు, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఆమోదం తెలిపినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశాను అని వెల్లడించారు. అమరావతికి తొలి దశ కింద రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు ముందుకొచ్చిందని, వచ్చే డిసెంబరు నుంచి అన్ని పనులు ప్రారంభమవుతాయని అన్నారు. రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని ఎక్కడికక్కడ సరిదిద్దుకుంటూనే, స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ తయారుచేస్తున్నాం అని ప్రధాని మోదీకి వివరించానని తెలిపారు. రాష్ట్రంలో నిర్మించాల్సిన జాతీయ రహదారుల జాబితాను కూడా ప్రధానికి అందించానని, వాటిని సకాలంలో పూర్తి చేయాలని కోరానని వెల్లడించారు.

**మిగతాది 2లో...**

## ఇదీ చంద్రబాబు మార్క్ పాలన




: విజయసాయిరెడ్డి

కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదన్న విజయసాయిరెడ్డి

రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్న సాయిరెడ్డి

జీవో విడుదలైనా.. నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విమర్శ

# 14వ తేదీ నుంచి పంచాయతీల్లో పల్లె పండుగ



## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అమరావతి ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:
ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు సత్వరమే మొదలుపెట్టాలని, కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు... పాలన మొదలైన తొలి వంద రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య ఉత్పన్నం కాదన్నారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని పంచాయతీల్లో నిర్వహించే 'పల్లె పండుగ' కార్యక్రమంపై కీలక సూచనలు చేశారు.. అక్టోబర్ 14వ తేదీ నుంచి ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులను మొదలుపెట్టాలని అధికారులను గతంలోనే ఆదేశించారు.. గ్రామ సభలలో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల ప్రారంభం గురించి ఈ సమావేశంలో చర్చించారు.
13,326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు, పని దినాల వివరాలను అధికారులు తెలిపారు. ఇక, ఈ నెల 14వ తేదీ నుంచి వారం రోజులపాటు పనుల ప్రారంభాన్ని ఒక పండగలా చేయాలని ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 20వ తేదీ వరకూ పంచాయతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.



## న్యాయవాదుల విహారయాత్ర విషాదం


చంద్రబాబు దిగ్భ్రాంతి

2లో

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మోహినీ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీవారు

- మాడవీధుల్లో స్వామిని దర్శించి తరించిన భక్తులు



## భారీ ప్రకటన రానుంది...

# సిద్ధంగా ఉండండి

## టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో మంత్రి నారా లోకేశ్

ఢిల్లీ ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:
ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. టాటా సన్స్ సంస్థ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్ తో అద్భుతమైన సమావేశం జరిగిందని వెల్లడించారు. దీనికి సంబంధించి రేపు ఒక భారీ ప్రకటన వెలువడనుంది... సిద్ధంగా ఉండండి అంటూ లోకేశ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసున్న ఫొటోను కూడా పంచుకున్నారు. లోకేశ్ ట్వీట్ చూస్తుంటే... రాష్ట్రానికి ఒక భారీ పరిశ్రమ వచ్చే అవకాశాలున్నట్టు అర్థమవుతోంది.



# విజన్ డాక్యుమెంట్ పై ప్రధానితో చర్చించా

(మొదటి పేజీ తరువాయి)



ఇంకా పలు అంశాలపై ప్రధాని మోదీకి స్పష్టత ఇచ్చానని చంద్రబాబు పేర్కొన్నారు. చాలావరకు ప్రధాని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇదే సహకారం భవిష్యత్తులోనూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారని, వారికి ధన్యవాదాలు తెలియజేశానని వివరించారు.

ప్రధానితో సమావేశం తర్వాత కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిశానని, ఆయనతో పలు విషయాలు కూలంకషంగా చర్చించానని చంద్రబాబు వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ అంశాన్ని ఆయనతో చర్చించానని, గత ప్రభుత్వం భూమి ఇవ్వలేకపోయిన విషయాన్ని, తాము అధికారంలోకి వచ్చాక భూమి కేటాయించిన అంశాన్ని ప్రస్తావించానని తెలిపారు. ఇక, ఇతర కేంద్ర మంత్రులు కూడా తమ పరిధిలో ఏపీ ప్రయోజనాల పట్ల సానుకూలంగా స్పందించారని చంద్రబాబు వివరించారు.

## చెరొకటి

(మొదటి పేజీ తరువాయి)

హర్యానాలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు మ్యాజిక్ ఫిగర్ 46 కాగా... బీజేపీకి స్పష్టమైన ఆధిక్యం లభించింది. 37 స్థానాలకు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ మరోసారి విపక్ష హోదాతో సరిపెట్టుకుంది. ఐఎన్ఎల్ డీ 2, ఇతరులు 3 స్థానాలు దక్కించుకున్నారు. అటు, ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. మరోవైపు, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో నెగ్గి ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం సబబేనని నిరూపించుకోవాలని భావించిన బీజేపీకి ఆశాభంగం కలిగింది. జమ్మూ కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి 48 చోట్ల నెగ్గింది. ఇందులో నేషనల్ కాన్ఫరెన్స్ 42, కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలిచాయి. అయితే, బీజేపీ సొంతంగా 29 స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. పీడీపీ 3, జేపీసీ 1, సీపీఐ (ఎం) 1, ఆప్ 1, ఇతరులు 7 స్థానాలు దక్కించుకున్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారుడు అర్షద్ ను అభినందించిన మంత్రి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 08:

నంద్యాల కు చెందిన అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారుడు అర్షద్ ను మంగళవారం సాయంత్రం న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అర్షద్ ఇటీవల ప్యారిస్ లో జరిగిన పారా ఒలింపిక్స్ లో సైక్లింగ్ లో భారత దేశం తరపున పాల్గొన్నాడు. పారా ఒలింపిక్స్ లో సైక్లింగ్ లో భారత దేశం పాల్గొనడం ఇదే మొదటిసారి.నంద్యాలకు చెందిన అర్షద్ 10 సంవత్సరాల వయసులో రోడ్డు ప్రమాదం లో ఒక కాలు కోల్పోవడం జరిగింది. ప్రమాదం జరగక ముందు తైక్వాండో క్రీడలో పతకాలు సాధించిన అర్షద్ , ప్రమాదంలో కాలు కోల్పోయిన తర్వాత డాక్టర్ రవి కృష్ణ ప్రోత్సాహంతో విలువిద్యలో (ఆర్చరీ) ప్రత్యేక కోచ్ తో నంద్యాలలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో పాల్గొని పతకాలు సాధించాడు. అటు తరువాత హైదరాబాద్ మెహతా ఫౌండేషన్ లో ఇచ్చిన ప్రోత్సాహంతో హిమాలయాల్లో భాగీరథి పర్వతాన్ని ఒక కాలుతోనే అధిరోహించడం జరిగింది. బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఒక కాలుతోనే సైకిల్ యాత్ర చేయడం జరిగింది. స్విమ్మింగ్ బాడీ బిల్డింగ్ లో కూడా రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాడు.




మంగళవారం మంత్రి ఫరూక్ కార్యాలయంలో నంద్యాల ఐఎంఏ, దివ్యాంగుల సంక్షేమ సంఘం, లయన్స్ క్లబ్ , కళారాధన ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ అర్షద్ కు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఇప్పించాలని మంత్రి ఫరూక్ కు విజ్ఞప్తి చేశారు.మంత్రి ఫరూక్ స్పందిస్తూ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడలలో పాల్గొని దివ్యాంగుడైన అర్షద్ తన వైకల్యాన్ని అధికమించి అనేక పతకాలు సాధించడం ప్రశంసనీయమన్నారు. అర్షద్ ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అర్షద్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించడానికి ప్రయత్నిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ రాణి ,డాక్టర్ పనీల్, రాష్ట్ర నాయకులు డాక్టర్ అనిల్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎంపీవి రమణయ్య,లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, జిల్లా చైర్మన్ శ్రీకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**మోహినీ అవతరాంలో దర్శనమిచ్చిన శ్రీవారు - మాడవీధుల్లో స్వామిని దర్శించి తరించిన భక్తులు**

తిరుమల,ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:

తిరుమల తిరుపతి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా



తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ÷రిళిహిని అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. బ్రహ్మోత్సవాల్లో ఈ రోజు కీలక ఘట్టం గరుడ సేవ ఉండనున్నందున తిరుమల కొండ భక్తులతో కిటకిలాడుతోంది.

మరోవైపు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. శీవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ వకుళమాత రెస్ట్ హౌస్ వరకు ఉంది. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. తిరుమలలోని ప్రధాన కూడళ్లలో 28 భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసిన టిటిడి. కొండపై ఎక్కడున్నా భక్తులు గరుడసేవను తిలకించేలా ఏర్పాట్లు చేసింది. పోలీసు, టీటీడీ విజిలెన్స్, అక్టోపస్, బాంబ్ డిస్పోజబుల్ సిబ్బందితో కలిపి 7 వేల తో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2700 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలను ఆట కట్టించేందుకు సాంకేతికత ను వినియోగిస్తోంది చిన్నారులు, వృద్ధులు, మానసిక వికలాంగులు తప్పిపోతే గుర్తించేందుకు 10 చోట్ల జియో ట్యాగింగ్ ను కూడా టీటీడీ ఏర్పాటు చేసింది.

# బాలికపై లైంగిక దాడి

## విచారం వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్



అమరావతి ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:

పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం డంపింగ్ యార్డు దగ్గర జరిగిన అఘాయిత్యం గురించి తెలిసి చాలా బాధ కలిగిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేదంటే నిందితుడుఇ తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేదని అన్నారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

" ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు అందచేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకులను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని ఆదేశించాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఇదీ చంద్రబాబు మార్క్ పాలన

అమరావతి ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ప్రభుత్వం జీతాలు కూడా చెల్లించడం లేదని ఆయన విమర్శించారు. రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని... ఈ విషయాన్ని కుల మీడియా ఫ్రంట్ పేజీలో తాటికాయంత అక్షరాలతో రాసిందని అన్నారు. టీవీల్లో రోజంతా బ్రేకింగ్ న్యూస్ లు నడిచాయని చెప్పారు.

జీవో విడుదలైనా... నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విజయసాయి దుయ్యబట్టారు.



చంద్రబాబు కుతంత్రాలు అలాగే ఉంటాయని విమర్శించారు. సమగ్ర శిక్షణలో 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 2 నెలలుగా జీతాలు లేవని అన్నారు. ప్రాణాలు రక్షించే 108, 104లో పని చేసే 6,500 మందికి జులై నుంచి నయా పైసా విదల్చలేదని చెప్పారు. వీరే కాదు అనేక డిపార్టుమెంట్లలో వేల మంది చిరుద్యోగుల జీవితాల్లో దసరా, దీపావళి పండుగలు వస్తున్నా... చిమ్మ చీకట్లు తొలగిపోలేదని అన్నారు. 'ఇదీ చంద్రబాబు మార్కు పాలన... దీన్ని మార్పు అనాలంట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# న్యాయవాదుల విహారయాత్ర విషాదం

## చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8:

విజయవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు ప్రయాణిస్తున్న బస్సుకు ఘోర ప్రమాదం సంభవించింది. న్యాయవాదులు అంతా కలిసి రెండు బస్సుల్లో విహారయాత్రకు వెళ్లారు.




ఈ క్రమంలో రాజస్థాన్‌లోని అజ్మీర్ వద్ద మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు రెండు బస్సుల్లో ఒక బస్సు ప్రమాదానికి గురైంది.ఆగి ఉన్న ట్రక్కును న్యాయవాదుల బస్సు ఢీ కొట్టడంతో సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ భార్య జ్యోత్స్న అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రాజేంద్రప్రసాద్ సహా మరో 11 మందికి గాయాలవ్వగా.. వారందరినీ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రాజస్థాన్ లో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్న ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి జ్యోత్స్న మృతి చెందడంపై చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యం పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన సీఎం%ౌ%వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బస్సు ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని తన కార్యాలయ అధికారులకు సీఎం సూచించారు.

# ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం...

## తిరుమలలో మైక్రోబయాలజీ ల్యాబ్

ఏపీ ప్రభుత్వం ఆహార భద్రత తనిఖీల కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది.

ఇందులో భాగంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ రాష్ట్రంలో పలు చోట్ల ప్రయోగశాలలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందికి శిక్షణ ఇవ్వనుంది.



తిరుమల, విశాఖపట్నం, కర్నూలులో మైక్రోబయాలజీ ల్యాబ్ లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో ఐదు ప్రాథమిక ప్రయోగశాలలు, 15 మొబైల్ ల్యాబ్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి ల్యాబ్ లో రూ.21 కోట్లతో మౌలిక వసతుల ఏర్పాటుకు ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఒప్పందం కుదిరింది. గత ఐదేళ్లలో ఆహార భద్రత, ప్రమాణాల్లో రాష్ట్ర ర్యాంకు బాగా పతనమైంది.

## ఆ బ్రిడ్జి పై ప్రయాణం చేయాలంటేనే


# భయం.. భయం.!

### కుందూ నది బ్రిడ్జిపై రక్షణ కంచె నిర్మించండి.

**-బుజ్జి పై నడిచి వెళ్లాలంటే భయం గుప్పెట్లో విద్యార్థిని విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, వాహనదారులు.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 08: మండల కేంద్రమైన బండి ఆత్మకూరు గ్రామంలోకి వెళ్లాలంటే గ్రామ సమీపంలో గల కుందూ నదిపై రక్షణ గోడ లేకపోవడంతో ప్రజలు భయపడుతున్నారు. ప్రతిరోజు ఈ బ్రిడ్జి మీద బండి ఆత్మకూరు గ్రామ ప్రజలు, కాలేజీకి, పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాకునూరు, ఎర్రగుంట్ల, కరిమద్దెల గ్రామాల ప్రజలు ప్రతిరోజు వందలాది సంఖ్యలో ఈ బ్రిడ్జి దాటుకుని వెళ్లాలి. కుందూ నది నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో రక్షణ గోడ లేక చాలామంది భయపడుతూ ఈ బ్రిడ్జిని దాటవలసి వస్తుంది. చిన్నపిల్లలు బ్రిడ్జిపై వెళ్లాలంటే భయపడుతూ తల్లిదండ్రుల సహాయంతో వెళ్లాల్సి వస్తుంది. దాదాపు 100 మీటర్ల పొడవున ఉన్న ఈ బుజ్జికి ఇరువైపుల రక్షణ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉందో నది బ్రిడ్జి పై రక్షణ కూడా నిర్మించాలని, నిర్మిస్తారని ఆశిద్దాం.




## హత్య కేసులో ముద్దాయికి జీవితఖైదు

**మరియు 1000/- రూపాయల జరిమాన విధించిన న్యాయస్థానం.**

**-సత్ఫలితాలిస్తున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ"**

**:జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్ర ప్రగతి గోస్పాడు అక్టోబర్ 08: గోస్పాడు పీఎస్ సిఆర్ .నే .52/2022 యూ /%వావష% 302 ఐపీసీ నేసే సంజీవరాయుడు %ం/శీ% బాల ఓబన్న, వయస్సు 23 సం,,లు యం. క్రిష్ణాపురం గ్రామం, గోస్పాడు మండలం నేసే బాలన్న ఏ ప్రసాద్ తండ్రి ఆనందరావు, యం. క్రిష్ణాపురం గ్రామం, గోస్పాడు మండలం , జీవిత ఖైదు మరియు 1,000/- జరిమాన,06-04-2022వ తేదీ తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ముద్దాయి తన పెద్దకొడుకు అయిన జయన్న పెళ్లి విషయంలో ముద్దాయికి తన భార్యతో మనస్పర్థలు వచ్చి పిర్యాది తల్లి ముద్దాయికి భార్య అయిన నేస నాగమ్మను గొడ్డలితో నరికి చంపినాడని ఫిర్యాది ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చెయ్యడమైనది. సదరు కేసు సంబందించి అప్పటి దర్యాప్తు అధికారి అయిన శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబునాయుడు విచారణ పూర్తిచేయగ నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కోర్టు నందు ఛార్జ్ షీట్ వేయడమైనది. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా.తిరుమలరావు ఆదేశాలమేరకు స్పీడ్ ట్రైల్ మానిటరింగ్ ద్వారా నంద్యాల టౌన్ డీఎస్పీ ఎన్.యుగంధర్ బాబు పర్యవేక్షణలో నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివసూల్ రెడ్డి మరియు గోస్పాడు యస్ఐ యూ .వెంకట ప్రసాద్ ఆద్వర్యంలో గోస్పాడు పోలీసు వారు సరైన సాక్షాదారులతో నిరూపించగా సదరు కేసుకు సంబందించి 5వ అడ్జెస్ట్ కోర్టు జడ్జి ఆర్ వి బి ఎస్ మురళిక్రిష్ణ ఆళ్లగడ్డ వారు ముద్దాయి నేసే బాలన్న ఏ ప్రసాద్ తండ్రి: ఆనందరావు, యం. క్రిష్ణాపురం గ్రామం, గోస్పాడు మండలం , జీవిత ఖైదు మరియు 1,000/- జరిమాన విదిస్తూ ఉత్తరులు జారీచేశారు.

## శ్రీ దుర్గా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 08: నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆలయంలో శ్రీ దుర్గా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గా దేవి అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలి వారు కోరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేకంగా దసరా శరన్నవరాత్రి వేడుకల పర్వదినాలలో శ్రీ దుర్గా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావడం ఏంతో భాగ్యంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మాండమైన వెండి తొడుగును అమ్మవారి విగ్రహానికి ఏర్పాటుచేసిన ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలకు ఆ అమ్మవారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు బసవేశ్వర్ రెడ్డి,రవికుమార్ రెడ్డి, రషీద్ ఎంపిటిసి, షఫీ ,అనిల్ రెడ్డి, ప్రసాదు ,కటారి బాలుడు,పరమేశ్వర రెడ్డి, ఐలూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టండి.!

**-14 నుండి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు. -ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించండి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల,అక్టోబర్ 08: ఈనెల 14 నుండి 20 తేది వరకు వారం రోజులపాటు నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమంలో నిర్దేశించిన అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, డ్వామా అధికారులను ఆదేశించారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహణపై ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, అడవులు, సైన్స్ %డ% టెక్నాలజీ, పర్యావరణ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, డ్వామా పీడీ జనార్ధన్ రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమంలో దాదాపు 90 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన 1024 పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని డిప్యూటీ సీఎంకు వివరించారు. ఉపాధి హామీ పథక




నిధుల అనుసంధానంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, బిటి రోడ్లు తదితర పనులకు ప్రారంభోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేసిన 1026 పనులకు వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేసి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో "పల్లెపండగ %-% పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో నిర్దేశించిన పనులకు పెద్దఎత్తున శంకుస్థాపనలు చేయాలన్నారు. శంకుస్థాపన కోసం గ్రామ పంచాయితీలు, ఎమ్మెల్యేలవారీగా రోజువారీ రూట్




మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి వరల్డ్ రికార్డ్ యూనియన్ అవార్డు అందుకున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 2081 కోట్ల వేతన బకాయిలు జమ చేశామని మంత్రి తెలిపారు. 2024-25 ఏడాదికిగాను రూ.4,500 కోట్ల నిధులతో పనులకు గ్రామ సభల ఆమోదం పొందాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులకు పల్లె పండుగలో శ్రీకారం చుట్టామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు మంజూరైన పనులకు పండుగ వాతావరణంలో భూమిపూజలు నిర్వహించాలన్నారు. ఉపాధి, ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన నిర్మాణాలు సంక్రాంతి పండుగలు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు జరుపుకోవాలని మంత్రి కలెక్టర్లను సూచించారు.

## పొటాష్ వాడటం ద్వారా మొక్కకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**-మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 08:** పొటాష్ వాడటం ద్వారా మొక్కకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని మహానంది చెంచులక్ష్మి గూడెం, మసీదుపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ...ఈ ఖరీఫ్ సీజన్లో దాదాపు 35 ఎకరాలలో వేసిన మామిడి, మొక్కజొన్న పంటలను ఆన్లైన్లో పంట నమోదు చేసి వారికి, ఈ కేవైసీ కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.చెంచుగూడెం రైతులకు ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి తెలిపి, పంట నమోదు జాబితాను చదివి వినిపించడం జరిగింది.వరి పంటలో పొటాష్ ఎరువుల ప్రాముఖ్యతను గురించి రైతులకు తెలియజేశారు. ఉద్యాన అధికారి శ్రీదర్ ఉద్యాన శాఖలో ఉన్నటువంటి సబ్సిడీల గురించి చెంచుగూడెం రైతులకు వివరించారు.అనంతరం మామిడి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.నంద్యాల జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి.వరి పంటలో సమగ్ర పోషక, సస్యరక్షణ పద్ధతులు తెలిపారు. అలాగే రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, ఎరువులు వాడుట ద్వారా, వ్యవసాయంలో సాగు ఖర్చు తగ్గించుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేంద్ర, ఏఈఓ శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు వసుంధర , కృష్ణ కాంత్ సర్పంచ్ చలం చలం శిరీష, చెంచులక్ష్మి గూడెం శ్రీను, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణ సుందరీకరణకు చర్యలు తీసుకోండి

**.-ముమ్మర పారిశుధ్య చర్యలతో పాటు సురక్షిత మంచినీటిని అందించండి.**

**-మురికి నీటి శుద్ధి ప్లాంట్ లకు స్థలాల ప్రతిపాదనలు పంపండి.**

**-అన్నా క్యాంటీన్లను పర్యవేక్షించండి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 08: నంద్యాల జిల్లాలోని మున్సిపల్ ప్రాంతాలలో పట్టణ సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అన్న క్యాంటీన్లు, 200 రోజుల ప్రణాళిక, ఎస్టిపి ల్యాండ్, పట్టణ సుందరీకరణ, శానిటేషన్, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లతో సమీక్షించారు. నంద్యాల ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ బేబీ, డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



మాట్లాడుతూ అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో ముమ్మర పారిశుద్ధ పనులు చేపట్టడంతో పాటు సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలన్నారు. పట్టణ సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో చేపట్టి పూర్తి చేసిన పనులన్నీటిని తాను స్వయంగా పరిశీలిస్తానన్నారు. అలాగే 200 రోజుల ప్రణాళిక లక్ష్యాల నివేదికలను తనకు సమర్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నూతనంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లను తరచూ పర్యవేక్షించాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడంతోపాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్లకు నిర్వహణకు సంబంధించి వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు వస్తే సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు. మురికి నీటి శుద్ధి ప్లాంట్ లకు అవసరమయ్యే స్థలాలకు నంద్యాలలో 3 ఎకరాలు, ఆళ్లగడ్డలో 2.8, ఆత్మకూరులో 3, నందికొట్కూరులో 3.4, డోన్ లో 7.5 ఎకరాల స్థల సేకరణ కొరకు సంబంధిత ఆర్డీవోలతో కోఆర్డినేట్ చేసుకొని వారం రోజుల్లో సంబంధిత ప్రతిపాదనలు కలెక్టరేట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల తో పాటు మున్సిపాలిటీలలో అందుబాటులో ఉన్న నిధులతో పట్టణ సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డోన్ మున్సిపాలిటీలో అమృత్ సరోవర్ కింద ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమయ్యే 20 సెంట్లు స్థలాన్ని కూడా సంబంధిత ఆర్డీవోతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని డోర్ మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో బయోగ్యాస్ కు అవసరమైన 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని నంద్యాల ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటినుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కమిషనర్లను సూచించారు. నంద్యాల పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. అన్ని మున్సిపాలిటీలలోని పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని తలపించేలా గ్రీనరీ ని పెంచడంతోపాటు ఆకర్షణీయమైన రీతిలో రోడ్డులకు ఇరువైపులా రంగులతో దిద్దిన చిత్రాలను వేయడంతోపాటు డివైడర్ల మధ్యలో గ్రీనరీని పెంచాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

## మహానందీశ్వరుని సేవలో ఎమ్మెల్యే పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 08: మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో మంగళవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ ఏఈవో మధు శేషవస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మునిసిపల్ స్థలాలను కాపాడండి లేదా పేదలకు పంచండి.

### -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 08: ప్రభుత్వ భూముల్లో పేదలు జానెడు స్థలాన్ని ఆక్రమిస్తే ఎక్కడ లేని చట్టాలు తీసుకవచ్చే అధికారులు నంద్యాల పట్టణంలోని నడిబొడ్డున వున్న మునిసిపల్ స్థలాన్ని ఆక్రమించి యదేచ్చగా రూమలు కడుతున్న మునిసిపల్ అధికారులు కళ్ళుండి గుడ్డివారిగా నటిస్తున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. అనంతరం రవిరాజ్ ఎఐయస్ ఎ నాగార్జున లు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాగా మారిన దగ్గర నుండి భూ కబ్జాలు ఎక్కువైయాయన్ని వాటిని నియంత్రించడంలో అధికారులు విఫలమైయ్యారని వారు దుయ్యబట్టారు భూ ఆక్రమణ దారులకు అధికారులు ఒంత పాడుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. భూ ఆక్రమణ దారులకు వంత పాడే అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి వున్న తమ ఆదినంలో వున్న మునిసిపల్ స్థలాలను పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. మునిసిపల్ అధికారులు పాలకొమ్మ చెట్టు స్థలంలో అనదికారంగా కట్టిన వాటిని కూల్చివేసి స్థలాన్ని వారి ఆదినంలోకి తీసుకొని యెడల సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మునిసిపల్ స్థలాలలో పేదలను కలుపుకొని జెండాలు పాతి పేదలకు పంచుతామని వారు హెచ్చరించారు పేదలకు ఒక న్యాయం రాబంధులకు ఒక న్యాయమా అని వారు మునిసిపల్ అధికారులను సూటిగా ప్రశ్నించారు. పేదప్రజలకు ఒక న్యాయం భూ ఆక్రమణ దారులకు ఒక న్యాయమా చట్టం న్యాయం అందరికి సమానంగా ఉంటాయని ఇకానైనా మునిసిపల్ అధికారులు కపటనిద్రా మేలుకోకపోతే జరిగే పరిణామలకు అధికారులే బాధ్యత వ్యవహరించాల్సి వస్తుందని వారు హితువు పలికారు.

# జాబ్ మేళా ను ప్రారంభించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 08: గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి , డిస్టిక్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి , డిస్టిక్ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ శైలజా రాణి , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పార్వతి , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 415 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మహానంది దేవస్థానం లో ఉచిత దర్శనం ఉన్నట్టా.? లేనట్టా ?

**-భక్తులకు కనపడని ఉచిత దర్శనం బోర్డు.**
**-ఎక్కడో మూలన ఏర్పాటు చేసిన దేవస్థానం అధికారులు.**





ఆంధ్ర ప్రగతి మహానంది, అక్టోబర్ 08: మహానంది పుణ్యక్షేత్రంలో ఉచిత దర్శనం ఉందా? లేదా? అనే డైలమా లో ఉన్న భక్తులు నిత్యం వేల సంఖ్యలో మహానందీశ్వర, శ్రీ కామేశ్వరి అమ్మవార్ల దర్శనార్ధం భక్తాదులు వస్తుంటారు అయితే దర్శనార్థం లోపలికి వెళ్ళిన భక్తులు ఉచిత దర్శనం ఎక్కడ ఉందో వెతకాల్సిన పరిస్థితి వస్తుంది, ఒకవేళ అక్కడ ఉన్నటువంటి సిబ్బందిని ఉచిత దర్శనం ఎక్కడ అని అడిగితే లేదనే సమాధానం కూడా వస్తుందని భక్తులు వాపోతున్నారు. మరికొందరు భక్తులు ఎక్కడో మూలన ఉన్న దర్శన వేళల బోర్డును గమనించి ఉచిత దర్శనం ఉంది కదా అని ప్రశ్నిస్తే, అక్కడ ఉన్నటువంటి సిబ్బంది ఈ సమయంలో ఉచిత దర్శనం ఉండదు టికెట్ కొనవల్సిందే అని కరాకండిగా చెప్పేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా దేవస్థానం ఉన్నతాధికారులు స్పందించి ఉచిత దర్శన భాగ్యాన్ని కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

# రాయలసీమ విశ్వవిద్యాలయం లో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేయాలి

### -ఆర్ యూ ఎదుట విద్యార్థి సంఘాల డిమాండ్.




ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 08: రాయలసీమ విశ్వవిద్యాలయం లో జరిగిన అవినీతి అక్రమాల పై ప్రభుత్వం విచారణ చేయాలని మంగళవారం విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం ఎదుట విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప , భీం ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ విజయభాస్కర్ ,అంబేద్కర్ విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షుడు మధుకృష్ణ లు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నందు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగులకు అక్రమంగా టైమ్ స్కేల్ ఇచ్చి హెచ్.ఆర్.ఎ,ఐ.ఆర్ వర్తింపజేస్తూ పదోన్నతులు కల్పించారని,అక్రమంగా ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ నాన్ టీచింగ్ టైమ్ స్కేల్ ఉద్యోగులును రెగ్యులర్ చేశారు.లాస్ట్ గ్రేడ్ పే స్కేల్ ఉద్యోగులకు వర్తింప జేసే జి.ఓ 194 ను అడ్డుపెట్టుకుని అడ్డదారిలో అక్రమంగా ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన వారికి మాత్రమే అని విశ్వవిద్యాలయ అధికారులు ప్రతిపాదనలు చేసి,ఐదు సంవత్సరాలు పూర్తి కాని వారికి కూడా టైమ్ స్కేల్ వర్తింపజేసి అక్రమాలకు పాల్పడ్డారు.అలాగే విద్యార్థులు చెల్లించిన ఫీజులు విద్యార్థుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా విద్యార్థులు చెల్లించిన ఫీజులను నాన్ టీచింగ్ టైమ్ స్కేల్ ఉద్యోగులకు అక్రమంగా జీత భత్యాలను విశ్వవిద్యాలయ అధికారులు చెల్లిస్తున్నారు. అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేయాల్సిన ఉద్యోగాలను అక్రమంగా విశ్వవిద్యాలయ అధికారులు పర్మినెంట్ ఉద్యోగులుగా భర్తీ చేశారు.విశ్వవిద్యాలయంలో ఆర్థిక ఆమోదం లేదని అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫైనాన్సు (టే న్యుర్) ఎల్ వి సుబ్బారెడ్డి ని 22 వ పాలకమండలి ఇతని సేవలు అవసరం లేదని డిస్మిస్ చేస్తూ పాలకమండలి ఆమోదం తెలిపింది .మరల ఇతన్ని విశ్వవిద్యాలయం అధికారులు ఇతని సేవలు అవసరమని అక్రమంగా ,ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా నియమించేందుకు విశ్వవిద్యాలయ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా పరిపాలన భవనం నందు ఏళ్ళ తరబడి కీలక శాఖలల్లో విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై విచారణ జరపాలని మరియు గతంలో ఐసెట్ కౌన్సెలింగ్ నందు అక్రమాలకు పాల్పడి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర విచారణ చేయాలని ఉన్నత విద్యా మండలి కార్యదర్శి నజీర్ ఆహమ్మద్ సిఫారసు చేసిన పలు అంశాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని విశ్వవిద్యాలయం లో జరిగిన ఈ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామ రాజు జిల్లా కార్యదర్శి వెంకటేష్, విశ్వవిద్యాలయ నాయకులు రమేష్ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటిన టమాటా, ఉల్లి ధరలు

**రూ. 100 దాటేసిన కిలో టమాటా**
**రూ. 70 వరకు చేరుకున్న కిలో ఉల్లి**
**ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తగ్గిన దిగుబడి**



అమరావతి ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 8: రెండు తెలుగు రాష్ట్రాల్లో టమాటా, ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. నెల క్రితం వరకు కిలో రూ . 30 వరకు ఉన్న టమాటా ధర... కొన్ని రోజులుగా భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం హోల్ సేల్ మార్కెట్ లో కిలో టమాటా రూ. 70 నుంచి రూ. 80 వరకు ఉంది. రీటైల్ మార్కెట్లో రూ. 100ను దాటేసింది. ఉల్లి ధర కూడా రిటైల్ మార్కెట్లో భారీగా పెరిగింది. ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ. 60 నుంచి రూ. 70 వరకు ఉంది. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడమే ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెపుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుకున్నంతగా పంట రాకపోవడం కూడా దీనికి కారణమని అంటున్నారు.

# నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు పటిష్టంగా నిర్వహించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబరు 08: జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న 302 నీటి వినియోగదారుల సంఘాలకు పటిష్టంగా ఎన్నికలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుకు వివరించారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్రంలోని పెద్ద, మధ్య, చిన్న తరహా నీటిపారుల కింద ఉన్న నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై జిల్లా కలెక్టర్లు, జల వనరుల శాఖ అధికారులతో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పరిధిలో కేసీ కెనాల్ కింద 86, ఎస్ఆర్బిసి కింద 49, తెలుగు కింద ప్రాజెక్టు కింద 47, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల కింద 120 వెరసి మొత్తం 302 సాగునీటి సంఘాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న 302 నీటి వినియోగదారుల సంఘాలకు పటిష్టంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నీటిపారుదల రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని... నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. అక్టోబర్ 16 నుంచి నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల ప్రక్రియ మొదలు అవుతుందని, ఇందుకు సంబంధించిన షెడ్యూలు, నామినేషన్ పత్రాలను కలెక్టరేట్లకు పంపడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ విడుదల చేసిన పిదప రోజు వారి కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలన్నారు. నీటి వినియోగదారుల సంఘానికి 6 మంది ప్రాదేశిక సభ్యులను ఎన్నుకోవాలని, వారి నుంచి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎంపిక చేసుకోవాలన్నారు. నీటి సంఘానికి అధ్యక్షున్ని ఎగువ ప్రాంతాల నుండి ఎన్నుకోబడినట్లయితే, ఉపాధ్యక్షుడు దిగువ ప్రాంతాల నుండి మరియు వైస్-వెర్సా నుండి తప్పక ఎంపిక చేయబడాలని మంత్రి పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి, జల వనరుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడుసుమిల్లి కుటుంబ సభ్యులకు వైఎస్ జగన్ పరామర్శ



, విజయవాడ ఆంధ్ర ప్రగతి : ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యే అడుసుమిల్లి జయప్రకాష్ కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళు లర్పించారు. విజయవాడ మొగల్రాజపురంలోని జయప్రకాష్ నివాసానికి వెళ్ళిన వైఎస్ జగన్.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జయప్రకాష్ కుమారుడు తిరుమలేష్‌తో పాటు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జయప్రకాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ క్రమంలో మాజీ శాసనసభ్యుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా జయప్రకాష్ తనదైన ముద్ర వేసుకున్నారని వైఎస్ జగన్ గుర్తుచేసుకున్నారు.

మరోవైపు.. అడుసుమిల్లి ఇంటికి వైఎస్ జగన్ వస్తున్నారన్న సమాచారంతో భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ అభిమానులు జయప్రకాశ్ ఇంటి వద్దకు చేరుకున్నారు. తమ అభిమాన నేత జగనన్నకు ఘన స్వాగతం పలికారు.

# కె ఎం రెడ్డి ఫ్యామిలీ డెంటల్ హెల్త్ కార్డు ను ప్రారంభించిన చేసిన మంత్రి ఫరూక్,తులసి రెడ్డి.




ఆంధ్ర ప్రగతినంద్యాల టౌన్ అక్టోబర్ 08 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న కె ఎం రెడ్డి డెంటల్ కేర్ ఫ్యామిలీ డెంటల్ హెల్త్ కార్డు ను రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, ప్రముఖ న్యాయవాది,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మార్క్ ఫెడ్ మెంబర్ తాతి రెడ్డి తులసి రెడ్డి మంగళ వారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కె ఎం రెడ్డి డెంటల్ కేర్ అధినేత డాక్టర్ కె ఎం రెడ్డి మాట్లాడుతూ 500 రూపాయలకు ఒక ఫ్యామిలీ డెంటల్ హెల్త్ కార్డ్ కుకుటుంబంలో 6 మందికి ఎన్ని సార్లైనా ఒక సంవత్సరం పాటు ఉచిత ఓ పి తో చూడబడునని తెలిపారు. అనంతరం మంత్రి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో దంత సమస్యలు ఉన్నాయని, డాక్టర్ కె ఎం రెడ్డి 500 రూపాయల కే ఫ్యామిలీ డెంటల్ హెల్త్ కార్డు ద్వారా ఒక సంవత్సరం పాటు కుటుంబం లోని 6 మందికి ఉచిత ఓ పి తో చూడడం అభినందించ విషయం అన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.